# మనం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

ఆదివారం | 24 | మే | 2026 పేజీలు: 13


## యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రాధాన్యం



ప్రభుత్వ విప్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి

2

# అకాల వర్షంతో మార్కెట్ యార్డ్ జలమయం

- నీటిపాలైన రైతన్నల కష్టం.. తడిసిముద్దైన వేలాది ధాన్య బస్తాలు
- అచ్చంపేట మార్కెట్ యార్డ్లో చెరువును తలపించిన దృశ్యాలు
- వర్షపు నీటిలో కొట్టుకుపోయిన ధాన్యం.. కన్నీరుమున్నీరైన రైతులు
- తక్షణ తడిసిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరిన అన్నదాతలు





2

నాగర్కర్నూల్ జిల్లా పరిధిలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలో అమలవుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రాజెక్టుల ఇంజినీర్లు, అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

## రెవెన్యూ-ఇరిగేషన్ శాఖల సమన్వయంతో ప్రాజెక్టులు వేగవంతం చేయాలి

- సాగునీటి ప్రాజెక్టులకు భూ సేకరణ నిర్దేశిత గడువులో పూర్తి చేసి తీరాలి...
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.....



3

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేస్తున్నాం : ఎంపీ మల్లు రవి
- రైతు రాజ్య నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఆధునిక సాగు పద్ధతులతో రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

5



# అకాల వర్షంతో మార్కెట్ యార్డ్ జలమయం

**- నీటిపాలైన రైతన్నల కష్టం.. తడిసిముద్దైన వేలాది ధాన్య బస్తాలు**
**- అచ్చంపేట మార్కెట్ యార్డ్లో చెరువును తలపించిన దృశ్యాలు**
**- వర్షపు నీటిలో కొట్టుకుపోయిన ధాన్యం.. కన్నీరుమున్నీరైన రైతులు**
**- తక్షణ తడిసిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరిన అన్నదాతలు**

అచ్చంపేట, మే 23 (మనం న్యూస్): నాగర్కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో శనివారం కురిసిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. మార్కెట్ యార్డ్ మొత్తం వర్షపు నీటితో నిండిపోవడంతో వేలాది ధాన్య బస్తాలు తడిసిముద్దయ్యాయి. ఎన్నో నెలల పాటు ఎండలో చెమటోడ్చి పండించిన పంటను ఆశలతో మార్కెట్కు తీసుకొచ్చిన రైతులు, కళ్లముందే ధాన్యం నీటిలో మునిగిపోతుండటాన్ని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

అకాల వర్షానికి మార్కెట్ యార్డ్ తలపించేలా . యార్డ్ అంతటా నీరు నిల్వ ఉండటంతో ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. కొంత ధాన్యం వర్షపు నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా, రైతులు చేతులతో, పలుగులతో, డోజర్ల సహాయంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారు. ఆ దృశ్యాలు అక్కడున్న వారిని కలచివేశాయి.

వర్షం మొదలైన వెంటనే రైతులు తమ ధాన్య బస్తాలపై టార్పాలిన్లు కప్పేందుకు ప్రయత్నించినా, భారీ వర్షం కారణంగా ప్రయోజనం లేకుండా పోయింది. కొందరు రైతులు బస్తాలను భుజాలపై మోసుకుంటూ ఎత్తైన ప్రదేశాలకు తరలించగా, మరికొందరు వర్షంలోనే ధాన్యాన్ని కాపాడేందుకు ప్రాణాలు పెట్టి పోరాడారు.

పంట పండించడం ఒక యుద్ధం.. కాపాడుకోవడం మరో యుద్ధం

రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ పంట పండించడానికి నెలల తరబడి కష్టపడాలి. ఎండలు, నీటి సమస్యలు, ఎరువుల ఖర్చులు, కూలీల కొరత, అప్పులు - ఇలా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని చివరకు పంట చేతికొస్తుంది. ఇప్పుడు అమ్మకానికి తీసుకొస్తే అకాల వర్షం వచ్చి మొత్తం ధాన్యాన్ని నాశనం చేస్తోంది అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

పంట పండించడం ఒక యుద్ధమైతే, దాన్ని కాపాడుకోవడం ఇప్పుడు మరో యుద్ధంగా మారింది అంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అప్పులు చేసి సాగు చేసిన రైతులకు ఈ అకాల వర్షం మరింత భారంగా మారిందన్నారు.

### మౌలిక వసతుల లేమిపై ఆగ్రహం

మార్కెట్ యార్డ్లో సరైన షెడ్లు, టార్పాలిన్లు, గోదాములు, నీటి పారుదల సదుపాయాలు లేకపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతున్నా అధికారులు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఈ నష్టం తప్పేదని రైతులు మండిపడ్డారు. యార్డ్లో వర్షపు నీరు నిల్వ కాకుండా కాలువలు ఏర్పాటు చేయాలని, తాత్కాలిక షెడ్లు కాకుండా శాశ్వత గిడ్డంగులు





నిర్మించాలని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వంపై రైతుల డిమాండ్లు

వర్షానికి తడిసిపోయిన ధాన్యాన్ని నాణ్యత పేరుతో తిరస్కరించకుండా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తడిసిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు ప్రత్యేక పరిహారం ప్రకటించాలని కోరుతున్నారు.

అదేవిధంగా -

మార్కెట్ యార్డులో శాశ్వత గోదాములు నిర్మించాలి

వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి

రైతులకు అత్యవసర సహాయ నిధి ఏర్పాటు చేయాలి

పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి పరిహారం చెల్లించాలి

తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

అని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అప్పుల భారంతో రైతుల ఆవేదన

ఇప్పటికే పెట్టుబడుల కోసం ప్రైవేటు అప్పులు చేసిన రైతులు, పంట అమ్మకాల ద్వారానే అప్పులు తీర్చాలని భావించారు. కానీ అకాల వర్షం కారణంగా ధాన్యం తడవడంతో నాణ్యత తగ్గి ధర పడిపోతుందనే ఆందోళన రైతుల్లో నెలకొంది.

కొంతమంది రైతులు ఇప్పటికే వడ్డీలు పెరిగిపోయాయి. ధాన్యం అమ్మకాలు ఆలస్యం అయితే కుటుంబ పోషణ కూడా కష్టమవుతుంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

### అధికారులు స్పందించాలి

మార్కెట్ యార్డ్లో జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేసి రైతులను ఆదుకోవాలని స్థానిక రైతు సంఘాలు, ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని రైతుల్లో భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రాధాన్యం

**ప్రభుత్వ విప్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్, 23మే, (మనం న్యూస్ ): యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన క్రీడలు, యువత, పర్యాటక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు, ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేసి, మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. డిగ్రీ కాలేజీలలో జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు తగ్గినా, యువతకు నైపుణ్యాలు ఉంటే ఎక్కడైనా ఉద్యోగాలు పొందగలరనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే ఈ చర్యల ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు.

విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తోందన్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇంజనీరింగ్, లా కాలేజీలు,



ట్రిపుల్ ఐటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, అడ్వాన్స్ లెర్నింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. యువత అవసరాలకు అనుగుణంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్కు ప్రత్యామ్నాయంగా భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు అభివృద్ధి చేస్తూ 40 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, గ్రీన్ ఫార్మా, రీసెర్చ్ ఇన్నోవేషన్ రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశంలోని ప్రముఖ కంపెనీలను కూడా ఈ ప్రాజెక్ట్ పరిధిలోకి తీసుకువచ్చేలా





ప్రణాళికలు ఉన్నాయని, పలు జోన్లుగా అభివృద్ధి చేసి భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాష్ట్రంలోనే పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. యువతకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ యువత అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.

మార్చి 6 నుంచి ప్రారంభమైన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వివిధ శాఖలకు సంబంధించిన ముఖ్య అంశాలపై ప్రతి వారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మే 18 నుండి 23 వరకు యువత, క్రీడలు, పర్యాటక రంగాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని అన్నారు. ముఖ్యంగా యువతకు నైపుణ్య శిక్షణలు, జాబ్ మేళాలు, క్రీడా పోటీలు, మాదకద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. మే 1 న నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఎంపికైన వారికి ఆఫర్



లెటర్లు, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందించామని చెప్పారు. అలాగే పర్యాటక రంగానికి సంబంధించి పిల్లలమర్రి, కోయిలసాగర్ వంటి పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 2కే వాకథాన్, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించామని పేర్కొన్నారు. జిల్లా లో అనేక అందమైన పర్యటక ప్రాంతాలు ఉన్నాయని వాటిని పర్యటకులకు ఆకర్షించే విధంగా అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు, యువత క్రీడలు , సహపాఠ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలని, చెడు మార్గాల వైపు పోవద్దని సూచించారు.

ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా ద్వారా ఎంపికైన ఉద్యోగార్థులకు ఆఫర్ లెటర్లను, సెట్విన్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే వివిధ క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించి, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, పరిశ్రమల శాఖ డి.యం. యాదయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు

# గడువులోగా పూర్తి చేయాలి

**ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలి.**

**నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి.**








వనపర్తి మే 23 (మనం ప్రతినిధి) వనపర్తి పట్టణ శివారులో గల శ్రీనివాసపూర్ లో 7.50 కోట్లతో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను నాణ్యవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. భవనం వద్ద నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్మించాలని, చుట్టూ ప్రహరీ నిర్మించి ఎలివేషన్ పనులను ఆదర్శనీయంగా, నాణ్యవంతంగా చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. భవన నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న వారికి ఇంటి స్థలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, రవి యాదవ్, ఎల్ఐసి కృష్ణ, పంచాయతీరాజ్ ఈఈ విజయ్ మోహన్, డిఈ లక్ష్మీనారాయణ, ఏఈ భాస్కర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ-ఇరిగేషన్ శాఖల సమన్వయంతో ప్రాజెక్టులు వేగవంతం చేయాలి....

**- సాగునీటి ప్రాజెక్టులకు భూ సేకరణ నిర్దేశిత గడువులో పూర్తి చేసి తీరాలి...**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.....**



ఉమ్మడి మహబూబ్ నగర్ మే 23 (మనం బ్యూరో): నాగర్కర్నూల్ జిల్లా పరిధిలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలో అమలవుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రాజెక్టుల ఇంజినీర్లు, అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి ప్రాజెక్టు వారీగా వివరాలను అడిగి తెలుసుకొని ఆరా తీశారు. ఏ ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరం, ఇప్పటివరకు ఎంత భూమి సేకరించబడింది, ఇంకా ఎంత భూమి సేకరించాల్సి ఉంది అనే అంశాలపై పూర్తి గణాంకాలతో నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణలో జరుగుతున్న ఆలస్యానికి గల కారణాలు, రైతుల అభ్యంతరాలు, కోర్టు కేసులు, పరిహారం చెల్లింపుల స్థితి వంటి అంశాలను కూడా సమగ్రంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...., రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా పనులు వేగవంతం చేయాలన్నారు. భూ సేకరణ అనేది ఏ ప్రాజెక్టు పురోగతికైనా కీలకమైన దశ అని, భూ సేకరణ దశలో చిన్నపాటి ఆలస్యం జరిగినా మొత్తం ప్రాజెక్టు పనులపై ప్రభావం పడే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. అందుకే ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక సమన్వయ బృందాలను ఏర్పాటు చేసి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని కలెక్టర్ ఆర్డీవో లకు అదేశించారు. రైతులతో సానుకూల చర్చల ద్వారా భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. వారికి చట్టప్రకారం న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రాజెక్టుల పురోగతిని మరింత వేగవంతం చేయడానికి రెవెన్యూ అదే విధంగా ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వారం పురోగతి నివేదికలు సమర్పించాలన్నారు. పెండింగ్ సమస్యలను స్థాయివారీగా సమీక్షించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో వేలాది ఎకరాల భూమికి సాగునీరు అందుబాటులోకి వచ్చి వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖల ఎస్సీలు పార్థసారథి, సత్యనారాయణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, ఆర్డీవోలు సురేష్ బాబు , జనార్దన్ రెడ్డి, యాదగిరి, బన్సీలాల్, తాహసిల్దార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# భూనిర్వాసితులకు నిధులు మంజూరు

**-ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేసిన నిర్వాసితులు.**

వనపర్తి మే 23 (మనం ప్రతినిధి) వనపర్తి నియోజకవర్గంలో ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు 100 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి భూ నిర్వాసితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఖిల్లా గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం, పరిసర తండా కర్నే తండా లిఫ్ట్, ఉమ్మడి గోపాల్పేట మండలంలోని బండరావిపాకుల, కొంకలపల్లి రిజర్వాయర్లలో భూములు కోల్పోయిన అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వంలో నష్టపరిహారం చెల్లించకుండా కాగితాలకే పరిమితం కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండింతలు అధికంగా నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకుందని చెప్పారు. ఈ మేరకు నియోజకవర్గంలోని భూ నిర్వాసితులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# రావూస్ కళాశాల ర్యాంకర్స్ కు నగదు ప్రోత్సాహం

**-కృతజ్ఞతలు తెలిపిన కళాశాల యాజమాన్యం.**

వనపర్తి మే 23 (మనం ప్రతినిధి) వనపర్తి జిల్లా కేంద్రంలోని రావూస్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఓ దాత నగదు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. గడ్డంపల్లి గ్రామానికి చెందిన బిల్డర్ సుధాకర్ రెడ్డి శనివారం కళాశాలకు వచ్చి ఇంటర్మీడియట్ సీనియర్ విభాగంలో 996 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన హసితా శ్రీ అనే విద్యార్థినికి 5 వేల నగదు ప్రోత్సాహాన్ని అందించారు. అలాగే ఇంటర్మీడియట్ సీనియర్ విభాగంలో 994 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన గీతాంజలి కి మరో 5 వేల నగదు ప్రోత్సాహాన్ని అందించి విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ రామ్ కుమార్, యాజమాన్య సభ్యులు కె. శ్రీనివాసులు, ఏ. శ్రీనివాస్, పి. అమరేందర్ రెడ్డి, బి. రమేష్ రెడ్డి లతోపాటు ఆర్. లక్ష్మారెడ్డి, పివిఎస్ఎన్ ప్రసాద్, నరేందర్ రెడ్డి లు నగదు ప్రోత్సహించిన సుధాకర్ రెడ్డిని అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# యువత ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలి

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

వనపర్తి మే 23 (మనం ప్రతినిధి) నేటి యువత ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ లో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా మే ఒకటవ తేదీన మహబూబ్నగర్ లో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. క్రీడా వారోత్సవాలలో పాల్గొన్న విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**– ఎస్ఐ పి.వీరబాబు**

చారకొండ,మే23(మనం న్యూస్): దేశంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపట్ల మండల ప్రజలు,విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరు పూర్తిగా అవగాహన కలిగి కలిగి ఉండాలని ఎస్ఐ వీరబాబు అన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మండల కేంద్రంలో శనివారం సైబర్ నేరలపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఎస్ఐ వీరబాబు  అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేస్తూ డబ్బులు కాళీ చేస్తున్నారని అన్నారు.ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకు వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.తమ ఫోన్లలో ఓటిపి,పేటీఎం,గూగుల్ పే,ఫోన్ పే,కేవైసీలను అప్ డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు, ముఖ్యంగా ఏపీకే ఫైల్ మెసేజ్ స్పందించకూడదని అన్నారు.ప్రస్తుతం పెరుగుతున్న ఆన్ లైన్ మోసాలు,సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి



బంధువులకు ,స్నేహితులకు,ప్రజలకు వివరించాలని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వైబ్ సెట్ల  ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు.ఎవరైనా పోలీస్ అధికారులమని చెప్పి నేరస్తులు మీపై డ్రగ్స్ కేసు నమోదు అయిందని,ఆసాంఘిక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుమల రావు.కానిస్టేబుళ్లు కొండల్ రెడ్డి, వేణు,నాయకులు, గ్రామస్థులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.








# అకాల వర్షం.. తడిసిన ధాన్యం

-వనపర్తి మార్కెట్ యార్డులో ధాన్యంలో నిలిచిన వర్షపు నీరు.

-లబోదిబోమంటున్న రైతన్నలు.

-తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి.

-బిఆర్ఎస్ అధికార ప్రతినిధి నందిమల్ల అశోక్.





వనపర్తి మే 23 (మనం ప్రతినిధి) వనపర్తి జిల్లాలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రైతుల ధాన్యం తడిసి ముద్దయింది. వనపర్తి మార్కెట్ యార్డులో విక్రయించేందుకు తెచ్చిన ధాన్యం నీటిపాలైంది. మధ్యాహ్నం వరకు తీవ్ర ఎండలతో ఉక్కపోతకు గురైన రైతన్నలు సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో తడిసి లబోదిబోమని కన్నీరు పెట్టుకున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి నందిమల్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో మార్కెట్ యార్డును సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఓదార్చారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.



# మన ఊరు.. మన గ్రంథాలయాలు!

**చదువుల తోట--విజ్ఞానాల మూట!!**

**ఆధునిక కవి రచయిత రామ్ పెరుమాండ్ల**

ఊరుకొండ మే 23 (మనం న్యూస్): ఊరుకొండ మండల వ్యాప్తంగా శనివారం మన ఊర--మన గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకుందాం అనే నినాదంతో పల్లె ప్రజల జీవన ముఖచిత్రాలను మార్చే విధంగా గ్రంథాలయాలు తయారవ్వాలని, ముఖ్యంగా విద్యారంగానికి అనుసంధానంగా ఉన్న విద్యా వ్యవస్థ అధికారులు తోడ్పాటు అందించాలని,ఆధునిక కవి రచయిత రామ్ పెరుమాండ్ల స్థానిక మండల విద్యాధికారి అబ్దుల్ రహీంకు వినతి పత్రం అందజేశారు.మన ఊరు ఊరంతా ఒక్కటవ్వాలని,ఊరికి ఒక ఒక గ్రంథాలయం నిర్వహించాలని దృఢ సంకల్పంతో బలంతో బీజం వేసుకున్నారు. 'జ్ఞానాన్ని పెంచాలి--అజ్ఞానాన్ని తరిమి వేయాలి అనే నినాదంతో'పుస్తకం పడితే హస్తం మారుతుందని,ఊరి భవిష్యత్తు కూడా బాగుపడుతుందని ఆకాంక్షించారు...ప్రతి ఊరిలో గుళ్ళు ఉన్నాయి.గోపురాలు, పుష్కలంగా ఉన్నాయి.కానీ మనుషుల బుర్రలకు పదునుపెట్టే గ్రంథాలయాలు ఎక్కడ ఉన్నాయి? రచ్చబండ దగ్గర పంచాయతీలు మానాలి.గ్రంథాలయాల గడపలు తొక్కి పుస్తక పఠనం చేయాలి.చేతిలో ఫోన్లు పట్టుకొని,సమయం వృధా చేసే యువత,పుస్తకాలు పట్టి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని,మన ఊరు బాగుపడాలంటే మన గ్రంథాలయాలు మన ఊరిలోనే వెలగాలని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రంథాలయాలతోట లాభాలమూటాని,లైబ్రరీ అంటే కేవలం పుస్తకాల గది కాదు,అది విజ్ఞానాల నిధి.బొమ్మల కథలు,బుజ్జిలోని నీతులు,కొలువుల సమాచారం,పోటి పరీక్షల విజ్ఞానం,దినపత్రికల వార్తలు,ఆధ్యాత్మిక విశేషాలు,నవలలు, వినోదాలు,నైపుణ్యాల విజ్ఞానం,సినిమాల సమాచారం,పసిడి ప్రైస్,షేర్ మార్కెట్ల లాభనష్టాలు,మధుపర్ల వినియోగం,గ్రంథాలయాలలో  నిక్షిప్తమై ఉన్నాయని విరివిగా ఉపయోగించుకుంటే 'విధిని వంచి ప్రపంచానికే విజేతలవుతారని', తన ప్రగాఢ విశ్వాసాన్ని నేటితరం బాలలకు గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి వివరించారు. 'పుస్తకాలు చదివే వాళ్లని...జ్ఞానాన్ని సంపాదించే వాళ్ళని అంటారు.మన ఊరి యువత,విద్యార్థులు బాగుపడాలంటే మన ఊళ్లో లైబ్రరీ ఉండాల్సిందే! అని మన ఊరు..మన లైబ్రరీలో ఏర్పాటు చేసుకుందాం.మన గ్రామ వికాసానికి జ్ఞాన ప్రగతికి బాటలు వేద్దాం!! గ్రంథాల ఏర్పాటుకు అందరం చేయి చేయి కలుపుదాం.నవ భారతాన్ని నిర్మించుకుందామని సమాచారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాదారం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానాచార్యులు రామస్వామి,ప్రాథమిక పాఠశాల ప్రధానాచార్యులు వెంకటేష్ గౌడ్ లు పాల్గొనడం జరిగింది.

# అలజడి సృష్టిస్తే సహించేది లేదు

**-సర్పంచ్ గట్టు నగేష్**

పెద్దమందడి మే 23 (మనం ప్రతినిధి) మండల పరిధిలోని బలిజపల్లి గ్రామంలో అలజడులు సృష్టిస్తే సహించేది లేదని గ్రామ సర్పంచ్ గట్టు నగేష్ హెచ్చరించారు. శనివారం ఉప సర్పంచ్ ఈశ్వర్ నాయక్ తో పాటు గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఆగస్టులో బొడ్రాయి పండుగ నిర్వహించేందుకు గ్రామస్తులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దళితుడినైన తనను సర్పంచ్ హోదాలో ఉత్సవ కమిటీకి చైర్మన్ గా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఇది జీర్ణించుకోలేని మాజీ సర్పంచ్, మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్ శుక్రవారం కొందరు బయట వ్యక్తులను గ్రామానికి రప్పించి గ్రామ బహిష్కరణ పేరిట వారిని రెచ్చగొట్టి ధర్నా చేయించడం సిగ్గుమాలిన చర్య అని హితవు పలికారు. గతంలో గ్రామపంచాయతీ పేరును మారుస్తూ ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టించిన రమేష్ గౌడ్ తీరును నిరసిస్తూ గ్రామస్తులు అప్పట్లో ఆగ్రహం వ్యక్తం




చేశారని చెప్పారు. గ్రామస్తులకు క్షమాపణ చెప్పి గ్రామ వ్యవహారాలలో పాల్గొనాలని గ్రామస్తులు సూచించగా అందుకు భిన్నంగా గ్రామ బహిష్కరణ అంటూ బయటి వ్యక్తులను తప్పుదోవ పట్టించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొడ్రాయి పండుగకు గ్రామంలో అలజడులు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, పానుగంటి రాజు, గట్టు భాస్కర్, నరసింహారావు, పల్లా నరేష్ రెడ్డి, విట్టా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేస్తున్నాం : ఎంపీ మల్లు రవి
- రైతు రాజ్య నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఆధునిక సాగు పద్ధతులతో రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



అచ్చంపేట, మే 23 (మనం న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం రైతు సంక్షేమానికే అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని నాగర్కర్నూలు ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్పష్టం చేశారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర గ్రామ రైతు వేదికలో శనివారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అన్నదాతల అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం అచ్చంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ వ్యవసాయ విధానాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు.

### 7రైతుల వద్దకే ప్రభుత్వం

ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల రోజులుగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో రైతులతో నేరుగా ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తూ వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుంటోందన్నారు. భూసార పరీక్షణ, అధిక యూరియా వినియోగం వల్ల కలిగే నష్టాలు, పంటల మార్పిడి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 1,600 గ్రామాల్లో 400 మంది వ్యవసాయ శాస్త్రవేత్తల సహకారంతో దాదాపు రెండు లక్షల మంది రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన పెరగడం వల్ల వ్యవసాయం మరింత లాభసాటిగా మారుతుందని పేర్కొన్నారు.

### రూ.21 వేల కోట్ల రుణమాఫీ

రైతుల ఆర్థిక భారం తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని ఎంపీ తెలిపారు. రూ.21 వేల కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని, రైతుబంధు వంటి పథకాల ద్వారా రైతు రాజ్య నిర్మాణానికి బాటలు వేస్తున్నామని చెప్పారు.

ప్రతి సోమవారం రైతులు ఇచ్చే ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి వారంలోపే పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా ప్రజాపాలన ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

### మొక్కజొన్న కొనుగోళ్లపై ప్రత్యేక చర్యలు

మొక్కజొన్న కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని ఎంపీ మల్లు రవి తెలిపారు. నాగర్కర్నూలు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టి కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రైవేటు రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, ఇతర ప్రాంతాల నుంచి హమాలీలను రప్పించడం ద్వారా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. గన్నీ సంచులు, గోదాముల కొరత, రవాణా సమస్యలు ఉన్నప్పటికీ రైస్ మిల్లులు, కాటన్ మిల్లులను అద్దెకు తీసుకొని రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

### రైతులు కొత్త పంటల వైపు అడుగులు వేయాలి

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పంటల సాగు చేయాలని సూచించారు. కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజల వంటి లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలని కోరారు.

రాబోయే వానాకాలం సాగుకు రైతులను సిద్ధం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలను నేరుగా గ్రామాలకు తీసుకువచ్చి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆధునిక సాగు విధానాలు, సేంద్రియ వ్యవసాయం, నీటి వినియోగ నియంత్రణ వంటి అంశాలపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.

### కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. స్థానిక రైతుల వద్ద ఉన్న మొక్కజొన్నను కొనుగోలు చేయకుండా విదేశాల నుంచి దిగుమతులు చేసుకోవడం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్నకు రూ.2,400 మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 ప్రోత్సాహకం అందిస్తోందని గుర్తు చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా కొంతమంది నాయకులు విమర్శలు చేయడం బాధాకరమన్నారు.

### రైతులు - శాస్త్రవేత్తల ముఖాముఖి

అనంతరం నిర్వహించిన రైతులు - శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమంలో రైతులు తమ సమస్యలు, సందేహాలను నేరుగా అధికారులకు, శాస్త్రవేత్తలకు వివరించారు. శాస్త్రవేత్తలు పంటల ఎంపిక, భూసార పరీక్షణ, నీటి నిర్వహణ, సేంద్రియ సాగు, పురుగుమందుల వినియోగ నియంత్రణ వంటి అంశాలపై రైతులకు సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, నాయకులు అంతటి మల్లేష్, గోపాల్ రెడ్డి, రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

---

# బగ్గుమంటున్న భానుడు

- అర్ధ సెంచరీ దిశగా ఉష్ణోగ్రతలు.
- వడగాలులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు.
- మధ్యాహ్నం అత్యవసరమైతేనే బయటకు రావాలి.
- ఆరోగ్య సహాయకుడు కూన గోవర్ధన్.



నాగర్ కర్నూల్ ( మనం న్యూస్:మే 23)రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఉదయం నుంచే మండిపోతున్న సూర్యుడు మధ్యాహ్నానికి నిప్పుల కొలిమిని తలపిస్తుండగా,వడగాలుల దాడితో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది.ప్రధాన రహదారులు జనసంచారం లేక వెలవెలబోతుండగా,ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు.50 డిగ్రీలకు చేరే అవకాశం హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో రాబోయే పక్షం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని ఆరోగ్య సహాయకుడు కూన గోవర్ధన్ తెలిపారు.ఇటీవల రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, వచ్చే రోజుల్లో 50 డిగ్రీల వరకు చేరే అవకాశం ఉందన్నారు.ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత మొదలై మధ్యాహ్నానికి భరించలేని స్థాయికి చేరుతోందని పేర్కొన్నారు.

### వడదెబ్బను తేలికగా తీసుకోవద్దు

చాలామంది వడదెబ్బను సాధారణ నీరసం లేదా డీహైడ్రేషన్గా భావిస్తారని,కానీ అది మెదడు,గుండె, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపి ప్రాణాపాయ పరిస్థితులకు దారి తీస్తుందని హెచ్చరించారు. హీట్ స్ట్రోక్ వచ్చిన తొలి ఐదు నిమిషాలు అత్యంత కీలకమని, వెంటనే చికిత్స అందించకపోతే ప్రమాదం పెరుగుతుందని తెలిపారు.

### ఇవే ప్రధాన లక్షణాలు

అధిక దాహం,తలనొప్పి, తలతిరగడం,చెమటలు రాకపోవడం,శరీరం ఎర్రబడటం, అలసట, బలహీనత,మూర్ఛ, మూత్రం తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలని సూచించారు.

### పాటించాల్సిన జాగ్రత్తలు

తరచూ నీరు తాగడం,మజ్జిగ, కొబ్బరి నీళ్లు,నిమ్మరసం వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదన్నారు.తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే తలపాగా, టోపీ,సన్ గ్లాసెస్ ధరించాలని, తెల్లటి తేలికపాటి దుస్తులు వేసుకోవాలని సూచించారు.కాఫీ, టీ,మద్యం,కార్బోనేటెడ్ పానీయాలకు దూరంగా ఉండాలని తెలిపారు.

### ప్రమాదంలో ఈ వర్గాల ప్రజలు

వృద్ధులు,ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలు,గర్భిణీలు,బీపీ, షుగర్,గుండె జబ్బులు ఉన్నవారు ఎక్కువగా ప్రమాదానికి గురయ్యే అవకాశముందని హెచ్చరించారు. అలాగే ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు,రోడ్డు కార్మికులు,ఇటుక బట్టీలలో పనిచేసేవారు,రేకుల షెడ్లలో నివసించే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

హీట్ వేవ్స్కు గ్లోబల్ వార్మింగ్ కారణం అర్బనైజేషన్ గ్లోబల్ వార్మింగ్,పారిశ్రామికరణ,ఎలినో ప్రభావాల వల్లే హీట్ వేవ్స్ తీవ్రత పెరుగుతోందని తెలిపారు. ఎండల ప్రభావంతో పనిగంటలు తగ్గిపోవడం వల్ల జీడీపీపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందన్నారు.

### ప్రత్యేక వార్డులు సిద్ధం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో హీట్ స్ట్రోక్ బాధితుల కోసం ప్రత్యేక వార్డులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి,చల్లటి నీటితో శరీరాన్ని తుడవాలని, ఓ ఆర్ ఎస్ ద్రావణం ఇవ్వాలని,అవసరమైతే 108 ద్వారా ఆసుపత్రికి తరలించాలని సూచించారు.

₹ప్రజలు అప్రమత్తంగా ఉండి₹ వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్య సిబ్బంది కోరుతున్నారు.

# విద్యా సేవే ఆయన కర్తవ్యం

**- పర్యావరణ పరిరక్షణే తన బాధ్యత**
**- 26 ఏండ్లుగా విద్యారంగంలో సేవలు**
**- యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ చే డాక్టరేట్**
**- ఆయిల్ సదానందం గౌడ్ (లెక్చరర్)**

చారకొండ,మే23(మనం న్యూస్): మహాత్మా జ్యోతిరావు పూలే,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో విద్యా వ్యవస్థలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూనే పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ,విద్య బోధన చేస్తు,పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతు,సామాజిక సమస్యలపై ఉద్యమిస్తు విద్యార్థుల్ని,యువకుల్ని ,మహిళల్ని,ప్రజలను చైతన్యం చేస్తు కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర(హిస్టరీ) అధ్యాపకునిగా ఆయిల్ సదానందం గౌడ్ సమర్ధవంతంగా నిధులు నిర్వహిస్తున్నారు.

తెలంగాణ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా జేడి లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా ఉత్తమ లెక్చరర్ అవార్డు -2022

దిశ ఫౌండేషన్ ఆఫ్ హైదరాబాద్ ద్వారా ఘంట చక్రపాణి,అల్లం నారాయణ చేతుల మీదుగా₹డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు - 2023₹,భారత భారతి సంస్థ ద్వారా బెస్ట్ మోటివేటర్ ఎర్రబైరు సురేందర్ రెడ్డి,తుడి హన్మంత రెడ్డి చేతుల మీదుగా₹ఉత్తమ లెక్చరర్ అవార్డు -2024₹,కల్వకుర్తి తాసిల్దార్ మంజూల ద్వారా₹ఉత్తమ తెలంగాణ ఉద్యమకారులు - 2015₹,₹తర్నకల్ హైస్కూల్ -2019,కల్వకుర్తి గర్ల్స్ హైస్కూల్ -2020,వివిధ హైస్కూల్ ల నుంచి ఎన్నో సన్మానాలు...సత్కారాలు, పొందుతూ,ఉమ్మడి పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఎంతో మంది విద్యార్థులకు,యువతకు ఆదర్శంగా నిలుస్తు తెలంగాణ జేఏసీ చైర్మన్ గా,కల్వకుర్తి ఆర్డీవో సాధనకారుడిగా కే ఎల్ ఐ,నీళ్ళ సాధకుడుగా సామాజిక ఉద్యమకారులు గా లెక్చరర్ సదానందం గౌడ్ ఆనందంగా జీవిస్తున్నారు.

## చదువుల్లో చురుకుగా...

చదువుల్లో ప్రతిభావంతుడైన వీరు కల్వకుర్తి తాలూకా తలకొండపల్లి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతు కుటుంబంలో అయిల్ యాదయ్య గౌడు,చెంద్రమ్మ దంపతులకు జన్మించారు.చిన్నప్పటి నుండి చురుకుగా ఉండేవారు.పేదరికం పెను శాపంగా మారింది.₹వసతి గృహాలు అన్నం పెట్టి అమ్మలా ఆదరించాయి.ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆరట్స్ కళాశాలలో చదివే స్థాయికి ఎదిగారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ఎంఏ,ఎంఫిల్, బిఈడి,సెట్ పూర్తి చేశారు.

## విద్యాభివృద్ధికి 26 ఏండ్లుగా కృషి....

కల్వకుర్తి నియోజకవర్గంలో గత 26 ఏళ్లుగా



జూనియర్,డిగ్రీ కళాశాలలో విద్య బోధిస్తూ విద్యార్థుల్లో విద్య,విజ్ఞానం,క్రమశిక్షణ,సంస్కారం,దేశభక్తిని పెంపొందించాడు.ఇంటర్ బోర్డు ఆదేశాల ప్రకారం'అడ్మిషన్ డ్రైవ్'పేరుతో వివిధ గ్రామాలను తిరుగుతూ,తల్లిదండ్రులతో మాట్లాడి కళాశాలలో విద్యార్థుల సంఖ్యను విరివిగా పెంచాడు.చక్కగా పాఠాలు బోధించి పూరిగుడిసేలో జీవిస్తున్న పేదింటి ఆడబిడ్డలకు జిల్లా,రాష్ట్ర స్థాయిలో చక్కటి ర్యాంకులు తెప్పించాడు.విద్యార్థుల తల్లిదండ్రులతో ,ఇంటర్ బోర్డు అధికారులతో ఉత్తమ లెక్చరర్స్ అవార్డులతో ప్రశంసలు పొందుతున్నాడు.వేలాదిమంది తన శిష్యులను టీచర్లు,లెక్చరర్లు,ఎస్త్సలు,కానిస్టేబుల్స్,అడ్వకేట్స్,జర్నలిస్టులు,తెలంగాణ ఉద్యమకారులుగా,లీడర్స్ గా ,ప్రజాప్రతినిధులుగా ఎదిగేలా తయారు చేసినాడు.తమ విద్యార్థుల్ని బహుముఖ రంగాల్లో స్థిరపడేలా చేస్తూనే ఒక సామాజిక విద్యావేత్తగా,పర్యావరణ పరిరక్షకునిగా పేరు పొందాడు.26 ఏండ్లుగా తను చేస్తున్న ఈ కృషికి ఈ ప్రతిఫలమే ఈ సన్మానాలు, సత్కారాలు, అవార్డులతో సంతోషపడుతున్నాడు,

## పర్యావరణ పరిరక్షణే బాధ్యత...

అతడు చెట్లను నాటడమే కాదు,నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా బతికించుకుంటాడు. చెట్టుకు వల్లెపట్టినట్టు నాటిన ప్రతి మొక్కకు పాదులు తీసి కన్న బిడ్డలకు పాలు తాపినట్లు చెట్లకు నిరంతరం నీళ్లు పడతాడు.చెట్ల విస్తరణకు ఆయువైనాడు,పర్యావరణ పరిరక్షణకు పురుడు పోశాడు.కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను₹గ్రీన్ కాలేజీ₹ గా మార్చి పుడమితల్లికి పచ్చని కేంద్రంగా మార్చి పచ్చని చెట్లకు చిరునామైనాడు.అతడే హిస్టరీ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయిల్ సదానందం గౌడ్.

నాటిన ప్రతి ఒక్కరిని పెంచాలని తపన కలిగిన వాడు.మొక్కలను బాధ్యతగా బతికించుకోవాలన్నాడు.

ఈ మధ్యకాలంలో ఆకతాయిల చేష్టలకు నిప్పు పెట్టడంతో చెట్లు కాలిపోతే మనసంతా బాధ పడ్డాడు.రోజుకు మూడుసార్లు చెట్లకు నీళ్లు పోసి బతికించేలా చేశాడు.ఆ కాలేజీలో పచ్చని చెట్లకు అతడు చిరునామైనాడు చెట్టు సాకడమే కాదు,ఏపుగా,పచ్చగా పెరగడానికి యూరియా పిండి మందులు వేశాడు.కత్తెరతో మొక్కల్ని అందంగా కత్తిరించాడు.కాలేజీకి గ్రీన్ గిఫ్ట్ అవార్డు వచ్చేలా చేశాడు.విద్య బోధించడం నా హాబీ, ఉద్యమాలు చేయడం అతని నైజం, పర్యావరణ పరిరక్షణే నా బాధ్యత





అంటాడు .కష్టాలు బాధతలు కృంగదీసిన పర్యావరణ కావడిని దించలే.మొక్కలే ఆరోగ్యానికి ఔషధాలన్నాడు₹ఎన్ సైక్లోపీడియా ఆఫ్ ది కాలేజ్ గా₹ఆ లెక్చరర్ నిలుస్తున్నాడు.

## తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర...

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నప్పుడే సామాజిక,అభ్యుదయ భావాలతో విద్యార్థినేతగా సమస్యలపై అభ్యుదయ భావాలతో ప్రశ్నించే తత్వాన్ని పెంచుకుంటూ వలసవాద ఆంధ్ర పాలనలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాల గురించి ప్రొఫెసర్ జయశంకర్ సార్,కోదండరాం సార్,వి. ప్రకాష్ బియ్యాల జనార్ధన్ సార్,కేశవరావు జాదవ్,కత్తి వెంకటస్వామి లాంటి సాన్నిహిత్యంతో తెలుసుకోవడం జరిగింది.

2001 ఏప్రిల్ 21 తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించడంతో జలదృశ్యంలో జయశంకర్ సార్,కెసిఆర్ ను అతి దగ్గరలో చూస్తూ స్ఫూర్తి పొంది ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యాను.నీళ్లు నిధులు నియామకాలు ,కరెంటు,బొగ్గు,చరిత్ర,సంస్కృతి,జర్నలిజం,సాహిత్యంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల గురించి తెలుసుకోని ఉడుకు రక్తం ఉరకలేస్త ఉద్యమాలకు సిద్ధమయ్యారు. ఉస్మానియా విద్యార్థి నాయకుడిగా తెలంగాణ వాదాన్ని వినిపిస్తు బతికించుకున్నాడు.

2001 లో కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎం డిగ్రీ కళాశాలలో హిస్టరీ లెక్చరర్ గా పనిచేస్తూ విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే మరొకవైపు తెలంగాణ ఉద్యమ పాఠాల్ని బోధించి విద్యార్థి,యువకుల్లో తెలంగాణ ఉద్యమ చైతన్యాన్ని కల్గించారు.తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఆద్వర్యంలో అధ్యాపకుల్ని ఉద్యమబాటలో పయనించేలాచేసి అందరి ఆదరాభిమానాలతో ₹2009 డిసెంబర్ 24 న కల్వకుర్తి జేఏసీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కానుగుల జంగయ్య,కూన స్కైలాబ్,నగేష్,గోపాల్,మబ్బు సాయన్న , దుర్గాప్రసాద్,రాఘవేంధర్ గౌడు,ఆనంద్ కుమార్,యడ్మ సత్యం,బాలాజీ సింగ్ సహకారంతో ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాలు,దీక్షలు,ధర్నాలు,రాస్తారోకోలు, నిర్వహించారు.₹దక్షిణ తెలంగాణలో ఎక్కడలేని విధంగా 175 రోజులు అత్యధికంగా తెలంగాణ దీక్ష శిభిరాన్ని



నడిపించాము.తన ఆట,పాట,మాట,కవిత్వాలతో గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమ చైతన్యాన్ని అందించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని నిక్కన ఉద్యమకారునిగా పేరుపొందారు.

## సామాజిక ఉద్యమ చైతన్యం....

నీతి,నిజాయితీ,నిబద్ధత,క్రమశిక్షణ నిరాడంబరంగాఅంకితభావంతో తన విధులను నిర్వహిస్తునే సామాజిక చైతన్యం కోసం మహనీయుల బాటలో అడుగులో అడుగులేస్తు మహాత్మా జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,నారాయణ గురు,సాహు మహరాజ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,కొండా లక్ష్మణ్ బాపూజీ,ప్రొఫెసర్ జయశంకర్,జల్కారీభాయి ,చాకలి ఐలమ్మ,షేక్ ఫాతిమా మొదలైన దళిత బహుజన సామాజిక ఉద్యమ నాయకుల పై వ్యాస రచన ఉపన్యాస పోటీలు నిర్వహించడం జయంతి,వర్ధంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించి విద్యార్థి,యువకులు,మహిళల్లో సామాజిక చైతన్యం రగిలిస్తూ తన ఆట,పాట, మాట,కవిత్వం,వ్యాసాలు వ్రాసి బహుజన రాజాధికార సాధన కోసం ముందుకు సాగుతున్నారు...

## సామాజిక ఉద్యమకారుల్ని ప్రభుత్వాలు,వివిధ సంస్థలు గుర్తించాలి

ఉన్న ఊరును కన్న తల్లిదండ్రులను వదిలిపెట్టి భార్యా బిడ్డలను బంధువులను దూరం పెట్టి ఉద్యమమే ఊపిరిగా,రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమంలో భాగస్వాలైనటువంటి నిక్కన ఉద్యమ చైతన్య మూర్తులు అయిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వాలు గంర్తించాలి. కానీ.... ప్రభుత్వాలు మారుతున్నవి,టోపీలు మారుతన్నవి,పాలకులు మారుతున్నారు ఉద్యమకారుల జీవిత స్థితిగతులు మాత్రం మారడం లేదు.గత ప్రభుత్వం 10 ఏండ్లుగా సామాజిక తెలంగాణ ఉమకారుల్ని నిర్లక్ష్యం చేసింది ఇప్పుడు ఫలితం అనుభవిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యమకారుల్ని గుర్తించి ఆదరించాలి,అక్కును చేర్చుకొని వారిని సన్మానాలు,సత్కారాలు,అవార్డులు అందించి గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాల్ని వెలికితీసి ఆండగా ఉండాలి.

సామాజిక విద్యావేత్త,పర్యావరణ పరిరక్షకులు,తెలంగాణ ఉద్యమకారులు 'అయిల్ సదానందం గౌడ్' కు ఇటీవల యునైటెడ్ అమేరికన్ యూనివర్సిటీ చే గౌరవ డాక్టరేట్ అవార్డు₹లభించడంతో సామాజిక విద్యావేత్తలు,మేధావులు,విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ ఇసుకతో వెళ్తున్న టిప్పర్ పట్టివేత

**- టిప్పర్ స్వాధీనం..**
**- డ్రైవర్, యజమాని పై కేసు నమోదు..**
**- కల్వకుర్తి ఎస్ఐ - ఎస్. కురుమూర్తి**

కల్వకుర్తి రూరల్, మే 23 (మనం న్యూస్); కల్వకుర్తి పట్టణ పరిధిలోని తిరుపతి హైవే రోడ్డు వద్ద రఘుపతిపేట గ్రామం (రామగిరి) ప్రాంతం నుంచి శనివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. టీఎస్ 31టీ 2997 నెంబర్ గల టిప్పర్ ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాన్ని అదుపులోకి తీసుకుని పరిశీలించగా అక్రమంగా



ఇసుక తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో టిప్పర్ను స్వాధీనం చేసుకున్నారు. వాహనం డ్రైవర్తో పాటు యజమాని సురేష్పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కల్వకుర్తి ఎస్ఐ ఎస్. కురుమూర్తి హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని ఆయన తెలిపారు.



# నిందితులకు శిక్షలు పడేలా కోర్టు డ్యూటీ సిబ్బంది సమర్థంగా పనిచేయాలి

**పెండింగ్ ఎన్బీడబ్ల్యూలు, సమన్లు వెంటనే అమలు చేయాలి**

**అదనపు ఎస్పీ రాజేష్ మీనా**

వనపర్తి, మే 23 (మనం న్యూస్ ): నేరస్థులకు చట్టపరంగా తగిన శిక్షలు పడేలా దర్యాప్తు, సాక్ష్యాధారాల సమర్పణ పటిష్టంగా ఉండాలని వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా పేర్కొన్నారు . కోర్టుల్లో శిక్షల శాతం పెరగడం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెరగడంతో పాటు పోలీసులపై విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, డీసీఆర్బీ అధికారులు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లతో అదనపు ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేర నియంత్రణ సాధ్యమవుతుందని చెప్పారు. కేసులు అనవసరంగా పెండింగ్లో ఉండకుండా కోర్టు డ్యూటీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



ఎఫ్ఐఆర్ నమోదైన దశ నుంచి కేసు పూర్తయ్యే వరకు అవసరమైన సాక్ష్యాలు, పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సమయానికి కోర్టుకు చేరేలా చూడడం సిబ్బంది ప్రధాన బాధ్యత అని వివరించారు.

సాక్షులు, బాధితులను సమయానికి కోర్టుకు హాజరు పరచడంతో పాటు కేసు పురోగతిపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కోర్టు సమాచారం, ప్రాసిక్యూషన్కు సంబంధించిన అంశాలను సంబంధిత ఎస్హెచ్ఓలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న నాన్బెయిలబుల్ వారెంట్లు (ఎన్బీడబ్ల్యూలు), సమన్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో పనిచేస్తేనే కేసులు కోర్టులో బలపడతాయని అన్నారు. కేసులకు సంబంధించిన పత్రాలు, సాక్ష్యాలు, సాక్షుల హాజరులో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును బాధ్యతాయుతంగా కోర్టులో ప్రవేశపెడితే శిక్షల శాతం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.

సమావేశంలో డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్, డీసీఆర్బీ ఎస్హెచ్ఓ తిరుపతి రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది గోవింద్, రవీందర్బాబు, డీసీఆర్బీ సిబ్బంది వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు హాజరయ్యారు.




## కల్వకుర్తి లో ప్రేమ పేరుతో యువతిపై వేధింపులు

**నిందితుడిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి...**

**కల్వకుర్తి నియోజకవర్గ బిజెపి నాయకుల డిమాండ్...**

కల్వకుర్తి రూరల్, మే 23 (మనం న్యూస్): కల్వకుర్తి మండలంలో ప్రేమ పేరుతో యువతిని వేధించి, ఫోటోలు, వీడియోలతో బ్లాక్మెయిల్ చేస్తున్న ఘటనను భారతీయ జనతా పార్టీ - కల్వకుర్తి పట్టణ మండల శాఖ తీవ్రంగా ఖండించింది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలనీ కల్వకుర్తి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి డిమాండ్ చేయడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షులు నరేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నరేష్ గౌడ్ మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని యువతి తండ్రి నీ కూడా ఫోన్ చేసి యువకుడు నానా బూతులు తిట్టి నిన్ను చంపేస్తామని బెదిరించడం జరిగింది వెంటనే నిందితుడిని కఠినంగా శిక్షించాలని నరేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ మాట్లాడుతూ...

నిందితుడిని కాపాడేందుకు రాజకీయ ఒత్తిళ్లు వస్తున్నాయన్న ఆరోపణలపై పోలీసులు ఏ మాత్రం లొంగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలనీ, బాధితురాలికి పూర్తి రక్షణ కల్పించి న్యాయం చేయాలనీ, కల్వకుర్తి పట్టణంలో కొంతమంది మైనార్టీ వర్గానికి సంబంధించిన యువకులు గంజాయి మత్తులో ఇలాంటి దుస్సహాలకు పాల్పడుతున్నారని, దానిలో భాగంగానే దళిత యువతని శారీరకంగా లొంగదీసుకుని చిత్రహింసలకు గురి చేయడం, మానసికంగా వేధిస్తున్నాడని లవ్ జిహాదిలో భాగంగానే బాధిత యువతిని బొట్టు పెట్టుకోకూడదు, దేవాలయాలకు వెళ్లొద్దు అని వేధిస్తూ ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్న యువకులను తక్షణమే అరెస్టు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తూ, నిందితున్ని కేసు నుంచి తప్పించుటకు కొంతమంది అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందనీ అన్నారు.

విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు కృష్ణ గౌడ్, నూరేండ్ల శేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, దళిత మోర్చా అధ్యక్షుడు పానుగంటి శివ, అభిలాష్ గౌడ్, పురం మహేష్, కుంభం లడ్డు గౌడ్, కంపిల భాస్కర్ సాయి, తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతం చేస్తాం .....

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్.....**

ఉమ్మడి మహబూబ్ నగర్ మే 23 (మనం బ్యూరో): హైదరాబాద్ నుండి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్, రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై సమీక్ష నిర్వహించారు...



శనివారం నాగర్ కర్నూలు వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పాల్గొన్నారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్లో ఫామ్ 1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలోని గ్రామాలు పట్టణాల్లో మార్కెట్ వేల్యూ అప్లికేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, తాహసిల్దార్లు, రెవెన్యూ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.





## రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు**

వంగూర్ మే 23 ( మనం న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం వంగూరు మండల పరిధిలోని జాజాల గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) 2026 సభ్యత్వం నమోదు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ యువతి యువకులకు స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరు చేస్తామని చెప్పి కాలయాపన చేయడం తగదని ఆయన విమర్శించారు గత సంవత్సరం జూన్ 2 అమలు చేస్తామని బహాటంగా ప్రచారం చేసుకొని అమలు చేయకుండా యువతను మోసం చేస్తారని ఆయన విమర్శించారు జిల్లాలో వందలాదిమంది యువతి యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని రుణాల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న నిరుద్యోగ యువతను పట్టించుకోకుండా వ్యవహరించడం తగదని ఆయన అన్నారు వచ్చేనెల జూన్ 2వ తేదీన తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తామని ప్రకటించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి శివ డివైఎఫ్ఐ నాయకులు రాహుల్ గణేష్ శివాని గాయత్రి తదితరులు పాల్గొన్నారు

## మరణించిన కుటుంబానికి సిఐటియు ఆర్థిక చేయుత

చారకొండ,మే23(మనం న్యూస్): తుర్కలపల్లి గ్రామానికి చెందిన పంచాయితీ కార్మికుడు కృష్ణయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా గ్రామపంచాయితీ కార్మిక యూనియన్ (సి ఐ టి యు) చారకొండ మండల కమిటీ రూ,,5000 ఆర్థిక చేయూత కుటుంబ సభ్యులకు అందించి ఆకుతుభానికి సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా మృతుడి భార్య కార్మిక సంఘం సభ్యులతో మాట్లాడుతూ...కృష్ణయ్య పది సంవత్సరాలుగా తురకలపల్లి పంచాయతీ కార్మికునిగా పని



చేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకునేది,ఇంటి పెద్దదిక్కును కోల్పోవడంతో నేను నాకుమారుడు దిక్కులేని పక్షుల మైనాము అని కృష్ణయ్య భార్య సావిత్రి తమ ఆవేదనను వ్యక్తం చేసింది.నాభర్త ఉద్యోగం నాకు ఇప్పించి నాకు న్యాయం చేయగలరని వేడుకుంది.కార్మిక నాయకులు స్పందిస్తూ కృష్ణయ్య కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.బాలస్వామి,గ్రామ పంచాయితీ కార్మిక యూనియన్ చారకొండ మండల అధ్యక్షుడు గెలవయ్య,కార్యదర్శి కావాలి మల్లయ్య,సహాయ కార్యదర్శి చిత్తారి వెంకటేష్,కృష్ణయ్య,కొమ్ము లక్ష్మయ్య,నరేష్,ఆరేకంటి లక్ష్మయ్య,శేఖర్,ఎండి బురాన్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో శ్రీశనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు

ఉమ్మడి మహబూబ్ నగర్ మే 23 (మనం బ్యూరో): శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జేష్ఠ మాసం కృష్ణ పక్షం సప్తమి, అష్టమి శనివారం రోజున ఆశ్లేష నక్షత్రం దినం రోజున బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం రోజున ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. శని గ్రహదోష నివారణకు శనేశ్వర హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ... ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ, కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పాలెం వెంకన్న దేవాలయంలో వైభవంగా శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు...

**- సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్న 30 మంది దంపతులు..**



ఉమ్మడి మహబూబ్ నగర్ మే 23 (మనం బ్యూరో): బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అలర్మెల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ట మాసం శుక్ల తదియ శనివారం రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 30 మంది కుటుంబాలు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలలో భక్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. సూక్ష్మంలో మోక్షమార్గము పొందుటకు అతి తక్కువ ఖర్చులో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించవచ్చునని భక్తులకు తెలిపారు. కోరిన భక్తులకు ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. శ్రీబాలాజీ అన్నదాన సత్రంవారి ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ చేసినట్లు డాక్టర్ పి.గోపాల్, శేఖర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు జయంత్ కుమార్, శుక్లా, ఆలయ సిబ్బంది బాబయ్య ,భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలను జీవిత కాలంలో భాగం చేసుకోవాలి

**- గ్రామీణ-పట్టణ యువత ఉత్సాహభరిత భాగస్వామ్యం అభినందించ దగ్గ విషయం.....**

**- నాగర్ కర్నూల్ జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని యువతకు పిలుపు....**

**- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్....**






ఉమ్మడి మహబూబ్ నగర్ మే 23 (మనం బ్యూరో): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23వ. తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన యువత క్రీడోత్సవాలు శనివారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ హాజరై మాట్లాడుతూ.....,యువతలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రభుత్వం కూడా యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకునేలా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వ లక్షణాల పెంపుకు, సమయపాలన అలవాటు చేసుకోవడానికి దోహదపడతాయని కలెక్టర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడా సంస్కృతి పెరుగుతోందన్నారు. ఇది భవిష్యత్తులో మరింత మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదగడానికి దోహదపడుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన యువకులు, యువతులకు జిల్లా కలెక్టర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పోటీల్లో విజయం సాధించిన వారిని అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విజయం ఒక్కరోజులో రాదని, నిరంతర సాధన, క్రమశిక్షణ, అంకితభావంతోనే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. అలాగే పోటీల్లో విజయం సాధించలేకపోయిన వారు నిరుత్సాహానికి గురికావద్దని సూచించారు. ఓటమిని అంతిమంగా భావించకుండా దాన్ని విజయానికి మెట్టుగా తీసుకోవాలన్నారు. యువత మరింత కృషి చేసి తదుపరి అవకాశాల్లో తమ ప్రతిభను నిరూపించుకోవాలని యువతకు సూచించారు. ప్రతి పోటీ అనుభవాన్ని భవిష్యత్తు విజయానికి పునాదిగా మార్చుకోవాలని తెలిపారు. ఓటమి గెలుపుకు నాంది అన్నారు. జిల్లాకు చెందిన యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారన్నారు. అందుబాటులో ఉన్న క్రీడా సదుపాయాలు, ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో క్రీడలను ఉపాధి అవకాశాలుగా కూడా మలచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి పంపిణీ చేశారు. కార్యక్రమం ముగింపులో యువతను క్రీడలు, ఆరోగ్యకర జీవన విధానం, సామాజిక బాధ్యతల వైపు మరింతగా మళ్లించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని అధికారులు, నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, జిల్లా టూరిజం అధికారి నరసింహ, డీఈఓ రమేష్ కుమార్, డిఎంహెచ్వో డాక్టర్ రవి కుమార్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# ఏదుల రిజర్వాయర్ బాధితులకు న్యాయం

**బండరావిపాకల, కొంకలపల్లికి పరిహారం విడుదల**

**ముంపు బాధితుల ఖాతాల్లో రూ.30 కోట్ల పరిహారం జమ**

**బండరావిపాకల, కొంకలపల్లి ఆర్అండ్ఆర్ బాధితులకు ఊరట - ఎమ్మెల్యే నిధులతో పలు అభివృద్ధి పనులకు మంజూరు**



రేవల్లి, మే 23, మనం న్యూస్ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ఏదుల రిజర్వాయర్ ముంపు ప్రభావంతో ఇళ్లు, భూములు కోల్పోయిన రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకల, కొంకలపల్లి గ్రామాల ఆర్అండ్ఆర్ బాధితులకు ఎట్టకేలకు ఖాళీ స్థలాల పరిహారం నిధులు జమయ్యాయి. సుమారు రూ.30 కోట్ల 13 లక్షల పరిహారం మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేయగా, శుక్రవారం సాయంత్రానికే లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఇందులో బండరావిపాకల గ్రామానికి రూ.25 కోట్లు, కొంకలపల్లి గ్రామానికి రూ.5 కోట్ల 13 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

శనివారం బండరావిపాకల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సత్యశీలరెడ్డి మాట్లాడుతూ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కోసం సర్వస్వం కోల్పోయిన రైతులు, ముంపు బాధితులకు పూర్తి స్థాయిలో పరిహారం అందించడం ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన బ్యాలెన్స్ చెల్లింపులను విడుదల చేయించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

బాధితుల సమస్యలపై ఎమ్మెల్యే మేఘారెడ్డికి, జిల్లా కలెక్టర్కు వినతిపత్రాలు సమర్పించామని, దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధుల విడుదలకు కృషి చేశారని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే ఎమ్మెల్యే నిధుల ద్వారా పలు అభివృద్ధి పనులకు ఆర్థిక మంజూరులు కల్పించినట్లు సత్యశీలరెడ్డి వెల్లడించారు. తలుపునూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో టాయిలెట్ల నిర్మాణానికి రూ.7 లక్షలు, పాత తండా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలు, తలుపునూర్ గ్రామంలో తాగునీటి పైప్లైన్ లీకేజీల మరమ్మతులకు రూ.4 లక్షల 80 వేల రూపాయలు, కొంకలపల్లి గ్రామంలో పంపు షెడ్ పునరుద్ధరణకు రూ.1 లక్ష 35 వేల రూపాయలు ఎమ్మెల్యే నిధుల నుంచి మంజూరు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ సుకుమార్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాడల పర్వతాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిరి మల్లేష్, పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**25 ఏళ్ల తర్వాత సరస్వతి శిశు మందిరంలో కలిసిన బాల్య మిత్రులు**



వనపర్తి, మే 23 మనం న్యూస్ : 25 సంవత్సరాల క్రితం పాఠశాల గదుల్లో కలిసి చదువుకున్న స్నేహితులు... కాలగమనంలో ఎవరి జీవితాల్లో వారు బిజీ అయినా, చిన్ననాటి జ్ఞాపకాలు మాత్రం వారిని మళ్లీ ఒకే వేదికపైకి తీసుకొచ్చాయి. వనపర్తి జిల్లా కేంద్రంలోని కేడీఆర్ నగర్లో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర పాఠశాల శనివారం భావోద్వేగభరితమైన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి వేదికైంది.

2000-2001 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత మరోసారి కలుసుకుని ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ, చిన్ననాటి అల్లరి చేష్టలు, తరగతి గదుల జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ పాత రోజుల్ని మళ్లీ సజీవం చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ కలయికలో విద్యార్థులు తమ కుటుంబ పరిస్థితులు, ఉద్యోగ జీవితం, పిల్లల భవిష్యత్తు వంటి విషయాలను పరస్పరం తెలుసుకుంటూ ఆత్మీయతను పంచుకున్నారు.

**గురువులకు ఘన సన్మానం**

మాకు భవిష్యత్తు చూపింది గురువులే అంటూ పాదాభివందనం తమకు అక్షరజ్ఞానంతో పాటు క్రమశిక్షణ, విలువలు నేర్పి జీవితంలో ఉన్నత స్థితికి చేర్చిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. నాటి ఆచార్యులు చెన్నకేశవ, నాగరాజ్, ఉపేందర్ రావు, పద్మ కేశవ్‌తో పాటు మాతాచార్యులు త్రివేణి, అరుణ, వనజ, వర్ణమాల, రాజేశ్వరమ్మలను వేదికపై శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం గురువులకు పాదాభివందనం చేస్తూ తమ కృతజ్ఞతను తెలియజేశారు. ఈ దృశ్యాలు అక్కడి ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేశాయి.

**విద్యార్థుల ప్రగతే మా నిజమైన బహుమతి గురువుల ఆనందానికి అవధులు లేవు**

ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు భావోద్వేగానికి లోనయ్యారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు భవిష్యత్తును నిర్మిస్తారు. ఇన్నేళ్ల తర్వాత కూడా మమ్మల్ని గుర్తుంచుకుని ఇంత గౌరవంగా సన్మానించడం మా జీవితంలో మరపురాని ఘట్టం అని పేర్కొన్నారు.

తాము బోధించిన విలువలతో సమాజంలో ఉన్నత స్థానాల్లో రాణిస్తున్న తమ విద్యార్థులను చూస్తుంటే గురువులుగా తమ జన్మ ధన్యమైందని ఆనందం వ్యక్తం చేశారు.

**బాల్య జ్ఞాపకాలతో సందడిగా సమ్మేళనం**

ఈ మధుర కలయికలో పూర్వ విద్యార్థులు ఎం. రాఘవేందర్, స్వామి, దామోదర్, బండారు ప్రవీణ్, సందీప్తో పాటు మరెందరో సహచరులు పాల్గొన్నారు. పాత ఫోటోలు చూసుకుంటూ, స్కూల్ రోజుల సంఘటనలను గుర్తుచేసుకుంటూ నవ్వుల్లో మునిగిపోయారు. 25 ఏళ్ల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం అందరి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

---



# పిడుగుపాటుకు కాడెద్దు మృతి

**తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచి రామచంద్రయ్య యాదవ్**

కొత్తకోట, మే 23 (మనం న్యూస్): తీవ్రమైన ఎండలతో పగలంతా అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోతతో అల్లాడిపోతున్న జనం, మూగజీవాలు. శనివారం సాయంత్రం తీవ్రమైన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం, పిడుగుల శబ్దంతో కొత్తకోట మండలాన్ని ఉక్కిరిబిక్కిరి చేసి భయాందోళన కలిగించింది.

మండల పరిధిలోని కనిమెట్ట గ్రామానికి చెందిన బోయ కృష్ణయ్య కుమారుడు బోయ నవీన్ అనే వ్యవసాయ రైతు కు నాలుగు ఆవులు ఒక జత కోడెదూడలు ఉండేవి. ఈరోజు సాయంకాలం వరకు బోయ నవీన్ కోడెదూడలను ఎద్దుల బండితో వ్యవసాయ పనులు పూర్తిచేసుకుని సాయంత్రం ఇంటికి సమీపంలో ఉన్న గడ్డి దొడ్డి వద్ద కోడెదూడలను మరియు నాలుగు ఆవులను ఉంచారు. అనుకోకుండా సాయంకాలం భారీ ఈదురు గాలులు వర్షంతో పిడుగులు పడడంతో గడ్డి దొడ్డిలో ఉన్న చెట్టు విరిగిపడి కాడెద్దు మృతి చెందినది. కాడెద్దు సుమారు లక్ష రూపాయలు దాకా ఉంటుందని తోటి గ్రామ రైతులు తెలిపారు. కాడెద్దాం మృతితో రైతుకు ఎద్దు కు అనుబంధంతో.. రైతు బోయ నవీన్ తలుచుకొని విలపించడం ఏడవడంతో తోటి రైతులు కూడా కన్నీటి పర్యంతమయ్యారు. రైతుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముంత రామచంద్ర యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన దురదృష్టకరమని రైతు బోయ నవీన్ కు భరోసా కల్పించి మనో ధైర్యాన్ని అందించారు. వెంటనే సర్పంచ్ మండల తహసిల్దార్, పశు వైద్య డాక్టర్ కు సమాచారం అందించారు.

సర్పంచ్ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాలను విపత్తు సహాయం నిధి ద్వారా రైతుకు నష్టపరిహారం అందుతుందని భరోసా కల్పించారు.

---

# ధాన్యం నాణ్యత పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి......**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.....**



ఉమ్మడి మహబూబ్ నగర్ మే 23 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ రైస్ మిల్లు, మేడిపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆకస్మికంగా సందర్శించారు. వరి ధాన్యం నిల్వ సామర్థ్యం, కొనుగోలు ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలా నిల్వ చేస్తున్నారో, గిడ్డంగుల సామర్థ్యం ఎంత ఉందో, ధాన్యం నాణ్యత పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిల్లు సామర్థ్యం 8000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం అందించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు సీఎంఆర్ రైస్ మూడు ఏసీకేలు ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుందని సివిల్ సప్లై అధికారి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....,

రైతులు పండించిన ప్రతి గింజకు సరైన గిట్టు బాటు ధర దక్కేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి, తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం అమ్మకానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తాగునీరు, నీడ, కుర్చునే సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల్లో నిల్వ ఉంచిన వరి ధాన్యం రాశులను పరిశీలించిన కలెక్టర్, ధాన్యం తడవకుండా, నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నిల్వ గిడ్డంగుల పరిశుభ్రత, రక్షణ చర్యలు, రవాణా సౌకర్యాలపై కూడా సమీక్ష నిర్వహించారు. రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లింగ్ ప్రక్రియకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మిల్లర్లకు పలు సూచనలు, సలహాలు సూచించారు. రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలను తెలుసుకుని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, సివిల్ సప్లై అధికారి నరసింహారావు, డీఎం సివిల్ సప్లై రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది, రైస్ మిల్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.





# రైతులకు ఆధునిక సాగుపై అవగాహన కల్పించాలి

**– రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల ముగింపు సదస్సులో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**– సంప్రదాయ పంటలతో పాటు లాభసాటి పంటల సాగుపై దృష్టి పెట్టాలి**

**– రాష్ట్రవ్యాప్తంగా 1,600 గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు**





పదర, మే 23 (మనం న్యూస్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ముగింపు సభ శనివారం నాగర్కర్నూలు జిల్లా పదర గ్రామంలోని రైతు వేదికలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి నాగర్కర్నూలు పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ సి.హెచ్. విద్యాసాగర్, డీన్ డాక్టర్ సి.హెచ్. వేణుగోపాల్ రెడ్డి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఒకే రకమైన పంటల సాగుపై ఆధారపడకుండా మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న కూరగాయలు, లాభసాటి పంటలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగుపై దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించాలంటే శాస్త్రవేత్తలు సూచించే పద్ధతులను కచ్చితంగా పాటించాలని తెలిపారు. రైతుల వద్దకే వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కోరారు.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,600 గ్రామాల్లో దాదాపు రెండున్నర లక్షల మంది రైతులకు ఆరు ప్రధాన వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యలో విద్యార్థులకు ప్రభుత్వం, విశ్వవిద్యాలయం కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం అధికారి డాక్టర్ ఎల్. కృష్ణ మాట్లాడుతూ మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న వరి రకాలను రైతులకు పరిచయం చేశారు. రసాయన యూరియా వినియోగాన్ని తగ్గించి పశువుల ఎరువులు, జీవన ఎరువులను ఉపయోగించడం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు.

నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి చినుకుల సేద్యం, తుంపర సేద్యం పద్ధతులను ఉపయోగించాలని సూచించారు. సకాలంలో విత్తనాలు విత్తడం ద్వారా పంట చివరి దశలో నీటి కొరత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం. శ్రీధర్ మాట్లాడుతూ పంటల మార్పిడి పద్ధతి ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. ముఖ్యంగా నూనెగింజలు, ఆముదం పంటల సాగును విస్తరించడం ద్వారా అదనపు లాభాలు పొందే అవకాశం ఉందని వివరించారు. అనంతరం నిర్వహించిన రైతులు - శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమంలో రైతులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈశ్వర్ రెడ్డి, స్రవంతి, శైలా, జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, పదర మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో యువతిని వేధించిన నిందితుని కఠినంగా శిక్షించాలి

**కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే – జైపాల్ యాదవ్**



కల్వకుర్తి రూరల్, మే 23 (మనం న్యూస్): ప్రేమ పేరుతో యువతిని వేధించడమే కాకుండా, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను చూపిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్న యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలికి ప్రభుత్వం అండగా నిలవాలని, ఆమెకు తగిన న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు.

**ప్రేమ పేరుతో బ్లాక్మెయిల్..**

కల్వకుర్తి పట్టణానికి చెందిన ఓ యువకుడు, మండలంలోని గ్రామానికి చెందిన యువతిని ప్రేమ పేరుతో నమ్మించి చనువుగా మెలిగాడు. ఒకే పాఠశాలలో చదువుకున్నప్పటి పరిచయం ప్రేమగా మారిన క్రమంలో, ఆ సమయంలో తీసిన ఫోటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని యువకుడు ఆమెను బ్లాక్మెయిల్ చేయడం ప్రారంభించాడు. మతాలు వేరు కావడంతో పాటు, యువతి పైచదువుల కోసం వెళ్లినప్పటి నుంచి యువకుడిలో అనుమానం పెరిగి, వేధింపులు తీవ్రమయ్యాయి. యువతి చదువుతున్న కళాశాలకు వెళ్లి దాడులకు పాల్పడటం, కుటుంబ సభ్యులను, బంధువులను బెదిరించడం వంటి అరాచకాలకు పాల్పడ్డాడు.

**దేవాలయాలకు వెళ్లొద్దు.. ఫోన్లు మాట్లాడొద్దు!**

నిందితుడు యువతిపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తూ, తన మాట వినాలని, వేరే ఎవరితోనూ మాట్లాడొద్దని, కనీసం దేవాలయాలకు కూడా వెళ్లకూడదని ఆంక్షలు విధించాడు. తన మతానికి అనుగుణంగానే ఉండాలంటూ నిత్యం వేధింపులకు గురిచేశాడు. ఈ వేధింపులు భరించలేక యువతి హైదరాబాద్కు వెళ్లగా, కుటుంబ సభ్యులు ఆమె కోసం మే 14 న ఊర్కొండ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆమెను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన సమయంలో, తనపై జరుగుతున్న వేధింపులను యువతి పోలీసుల ముందు ఉంచింది.

**రాజకీయ ఒత్తిళ్లకు తావులేదు..**

యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద విచారణ జరుపుతున్నారు.అయితే, నిందితుడిని కేసు నుంచి బయటపడేసేందుకు కొంతమంది రాజకీయ నాయకులు తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది అత్యంత దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆరోపించారు.ఈ క్రమంలోనే ఆయన స్వయంగా కల్వకుర్తి డీఎస్పీకి ఫోన్ చేసి బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి అండగా ఉండటమే కాకుండా, చట్టం తన పని తాను చేసుకుపోయేలా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో కల్వకుర్తి వైస్ ఎంపీపీ గోవర్ధన్, కడ్తాల మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్,మాజీ సర్పంచ్ ఎల్ఎన్ రెడ్డి,తోటపల్లి మాజీ ఎంపిటీసీ రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు పశువులు మృతి

**– అకాల వర్షంతో గిరిజన రైతుకు తీవ్ర నష్టం**

**– రూ.1.10 లక్షలతో కొనుగోలు చేసిన పశువులు క్షణాల్లో మృత్యువాత**

**– ప్రభుత్వం ఆదుకోవాలని రైతు మోత్య వేడుకోలు**

అచ్చంపేట, మే 23 (మనం న్యూస్): నాగర్కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలోని బుడ్డ తాండాలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం సమయంలో పిడుగు పడటంతో గిరిజన రైతుకు చెందిన రెండు పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది.

స్థానికుల వివరాల ప్రకారం బుడ్డ తాండాకు చెందిన గిరిజన రైతు మోత్య వ్యవసాయ పనుల కోసం ఇటీవలే రూ.1.10 లక్షల వ్యయంతో రెండు పశువులను కొనుగోలు చేశాడు. అప్పు చేసి తెచ్చుకున్న ఆ పశువులను శనివారం సాయంత్రం వ్యవసాయ పొలంలోని చెట్టుకు కట్టేసి ఉంచాడు. ఇదే సమయంలో ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం ప్రారంభమైంది. భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండగా చెట్టుకు కట్టేసి ఉన్న పశువులపై పిడుగు పడింది. దీంతో రెండు పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి.

ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని రైతుకు సమాచారం అందించారు. పశువులు మృతి చెందిన దృశ్యాన్ని చూసి రైతు మోత్య కన్నీరుమున్నీరయ్యాడు. అప్పు చేసి కొనుగోలు చేసిన పశువులు క్షణాల్లో మృతి చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు.

వ్యవసాయం చేసుకునేందుకు ఎంతో కష్టపడి అప్పు తీసుకుని పశువులను కొనుగోలు చేశాను. ఇప్పుడు అవి మృతి చెందడంతో కుటుంబ పోషణ ఎలా చేయాలో అర్థం కావడం లేదు అంటూ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

ప్రభుత్వం స్పందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని, తగిన నష్టపరిహారం మంజూరు చేసి న్యాయం చేయాలని రైతు మోత్య వేడుకున్నాడు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రైతుకు తక్షణ సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# వనపర్తిని వణికించిన అకాల వర్షం

**సాయంత్రం ఐదింటికే చీకట్లు.. పిడుగుల మోతతో ప్రజల్లో భయాందోళన**

వనపర్తి, మే 23 (మనం న్యూస్) : ఎండలతో ఉక్కిరిబిక్కిరైన వనపర్తి పట్టణ ప్రజలకు శనివారం సాయంత్రం ప్రకృతి ఒక్కసారిగా భిన్న రూపం చూపించింది. మధ్యాహ్నం వరకు మండిపడ్డ ఎండలు సాయంత్రం ఐదు గంటల ప్రాంతానికి ఒక్కసారిగా మాయమై, ఆకాశమంతా నల్లని మేఘాలు కమ్ముకోవడంతో పట్టణం రాత్రిని తలపించేలా మారింది. గాలివాన ప్రారంభానికి ముందే భారీ ఈదురుగాలులు వీయడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. అనంతరం భీకర పిడుగులు, ఉరుములతో కూడిన కుండపోత వర్షం కురవడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది.



**ఈదురుగాలులకు చెట్లు నేలమట్టం పలుచోట్ల ఫ్లెక్సీలు ధ్వంసం.. ట్రాఫిక్కు అంతరాయం**

వర్షానికి ముందు వీచిన బలమైన ఈదురుగాలుల ధాటికి పట్టణంలోని పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి రహదారులపై పడిపోయాయి. రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన ప్రకటన ఫ్లెక్సీలు, హోర్డింగులు కూలిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడింది .

ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తక్కువ సమయంలోనే భారీ వర్షం కురవడంతో డ్రైనేజీలు పొంగిపొర్లి రోడ్లు చెరువులను తలపించాయి.

**ఆశ్రయం కోసం పరుగులు ఒక్కసారిగా మారిన వాతావరణంతో అవాక్కైన ప్రజలు**

సాయంత్రం సమయానికి పనుల నిమిత్తం బయటకు వచ్చిన ప్రజలు ఒక్కసారిగా మారిన వాతావరణంతో ఆశ్రయం కోసం పరుగులు తీశారు. వ్యాపారులు తమ దుకాణాల ముందు ఉన్న సామగ్రిని హుటాహుటిన లోపలికి తరలించగా, పాదచారులు సమీప దుకాణాలు, బస్షెల్టర్లలో తలదాచుకున్నారు. పిడుగుల మోతతో చిన్నారులు, వృద్ధులు భయాందోళనకు గురయ్యారు.

**ఉక్కపోతకు ఉపశమనం కానీ నష్టం కూడా**

గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. అయితే ఈదురుగాలులు, పిడుగుల కారణంగా కొంత మేర ఆస్తినష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు. అకాల వర్షం నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.

# మే 25 నుంచి 30 వరకు మహిళా సంక్షేమ వారోత్సవాలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్, 23మే, (మనం న్యూస్ ) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 25 నుంచి 30 వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయిలో మే 25న నిర్వహించే గ్రామ సంఘాల సమావేశాలకు సర్పంచులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపి లు ఇతర ప్రజాప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని సూచించారు.అంగన్వాడీలు పోషకాహార స్టాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మే 26న సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామ స్థాయి స్వయం సహాయక సంఘాల సభ్యులను సన్మానించాలని తెలిపారు. అలాగే వికలాంగులు, వృద్ధ మహిళలు, కిశోర బాలికల కోసం ప్రత్యేక సంఘాలను నమోదు చేయాలని సూచించారు. కిశోర బాలికల సంఘాలకు బ్యాంకు ఖాతాల ప్రారంభానికి బ్యాంకు అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు.

అదే రోజు కిశోర బాలికల కోసం స్నేహ చిల్డ్రన్స్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా సమాఖ్యలు, మండల సమాఖ్యల కోసం రుణ మేళాలు నిర్వహించి బ్యాంకు లింకేజీలు కల్పించనున్నట్లు చెప్పారు.మే 28న కొత్త గ్రామ సంఘ భవనాలు, ఆహార ధాన్య నిల్వ భవనాలకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తి అయిన గ్రామ సంఘ భవనాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. భూత్పూర్, చిన్నచింతకుంట, దేవరకద్ర, మహబూబ్నగర్ మండలాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మిగిలిన స్వయం సహాయక సంఘ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడంతో పాటు మహిళా సమాఖ్యలకు కేటాయించిన కొత్త బస్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.మే 29న హైదరాబాద్లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తల కోసం ఇంక్యుబేటర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మే 30న అంగన్వాడీ పాఠశాలల్లో నమోదు కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు.

మహిళా సంక్షేమ వారోత్సవాల్లో ఆరోగ్య, విద్య, సంక్షేమ, సెర్ప్, ఎ.పి.ఎం లు తదితర అన్ని శాఖలు అధికారులు పరస్పర సమన్వయంతో పాల్గొనాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్ సంచయ్ జల్ భాగీదారి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పెర్కొలేషన్ ట్యాంకులు, మ్యాజిక్ సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పోట్లు, ఫిల్టర్ ఛానెల్స్, వంటి నీటి సంరక్షణ నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలు, వివరాలను మే 31లోగా జె ఎస్ జె బి యాప్లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

గత రెండు సంవత్సరాల్లో చేపట్టిన నీటి సంరక్షణ నిర్మాణాలను అటవీ, వ్యవసాయ, భూగర్భ జలాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, సాగునీటి, ఉద్యానవన, మిషన్ భగీరథ తదితర శాఖలు గుర్తించి జె ఎస్ జెబి 2.0 యాప్లో నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలకు రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి ఓ నరసింహులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు బర్లు మృతి



**- అకాల వర్షంతో రైతుకు తీవ్ర నష్టం**
**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉప సర్పంచ్, గ్రామ నాయకులు**

అచ్చంపేట, మే 23 (మనం న్యూస్): నాగర్కర్నూలు జిల్లా బాల్మూర్ మండలం రామాజీపల్లి గ్రామంలో శనివారం కురిసిన అకాల వర్షం విషాదాన్ని మిగిల్చింది. గ్రామానికి చెందిన గోరంట్ల రాజు, బాలస్వామికి చెందిన రెండు బర్లు పిడుగుపాటుకు మృతి చెందాయి.

స్థానికుల వివరాల ప్రకారం శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురుస్తుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో వ్యవసాయ పనులకు ఉపయోగించే రెండు బర్లు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో బాధిత రైతు కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. విషయం తెలుసుకున్న గ్రామ ఉప సర్పంచ్ మాంశెట్టి తిరుపతయ్య, ఆవుల తిరుపతయ్యతో పాటు గ్రామ పెద్దలు, నాయకులు,



గ్రామస్థులు ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రైతుకు ధైర్యం చెబుతూ ప్రభుత్వం తరఫున తగిన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అకాల వర్షాలు, పిడుగుపాట్లతో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బాధిత రైతుకు తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు.

# ఏ ఎం ఆర్ ఆగ్రో మిల్లుకు ధాన్యం తరలింపుపై రైతుల నిరసన

**మా వరిధాన్యాన్ని ఇతర మిల్లులకు పంపించండి**

**- ఉప్పరిపల్లి రైతుల వినతి**

ఉప్పునుంతల మే 23 మనం న్యూస్: మండలంలోని ఉప్పరిపల్లి గ్రామ రైతులు తమ వరిధాన్యాన్ని ఏ ఎం ఇండస్ట్రీస్ మిల్లుకు తరలించవద్దని జిల్లా కలెక్టర్, డీఎం సివిల్ సప్లైస్కు వినతిపత్రం సమర్పించారు. గత నాలుగు సంవత్సరాలుగా తాము పండించిన వరిధాన్యాన్నిఏ ఎం ఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ కు తరలిస్తుండగా, మిల్లు యాజమాన్యం తాలు లేకున్నా కూడా తాలు పేరుతో అధికంగా కటింగ్ చేస్తూ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని రైతులు ఆరోపించారు.ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామ రైతులు, మహిళా సంఘాలు కలిసి ఇకపై తమ ధాన్యాన్ని ఎ ఎం ఆర్ మిల్లుకు ఇవ్వకూడదని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో గ్రామ రైతులు కలిసి తమ ధాన్యాన్ని ఇతర మిల్లులకు పంపించాలని ఐకేపీ అధికారులను కోరగా, అధికారులు శ్రీ విశ్వేశ్వర మిల్లు పేరుతో ట్రాక్ షీట్ రాసి లారీని పంపించినట్లు తెలిపారు. అయితే రైతుల విజ్ఞప్తికి విరుద్ధంగా ఆ్ర02 గి 5143 నంబరు గల లారీ ఎ ఎం ఆర్ మిల్లుకు వెళ్లినట్లు రైతులు పేర్కొన్నారు.కావున తమ వరిధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆ మిల్లు కు తరలించకుండా, ఇతర మిల్లులకు మాత్రమే పంపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను రైతులు వేడుకున్నారు. రైతుల సమస్యను గుర్తించి న్యాయం చేయాలని ఉప్పరిపల్లి రైతులు కోరారు.



*మాగనూర్ మే 23(మనం న్యూస్ ): మాగనూర్ మండలం లోనీ తలంకేరి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీకీ క్రీడాశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారు 20 లక్షలు మంజూరు చేసినందుకు గ్రామంలో సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.*

# కె ఐ పి ఇనిస్టిట్యూట్ విద్యార్థినికి పాలిటెక్నిక్లో స్టేట్ 100వ ర్యాంక్



కల్వకుర్తి రూరల్,మే 23 (మనం న్యూస్): కల్వకుర్తి పట్టణంలోని కె ఐ పి కోచింగ్ సెంటర్ విద్యార్థిని గాయత్రి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 100వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. విద్యార్థిని సాధించిన ఈ ఘనతతో తల్లిదండ్రులు, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కె ఐ పి ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ కె. నవీన్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థిని గాయత్రి క్రమశిక్షణతో చదువుతూ లక్ష్య సాధన కోసం కష్టపడి ఈ విజయాన్ని అందుకుందని తెలిపారు. సంస్థలో నాణ్యమైన బోధన, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఫలితంగానే మంచి ర్యాంకులు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు.అధ్యాపకులు గణేష్, భాస్కర్ విద్యార్థినిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గాయత్రి సాధించిన స్టేట్ 100వ ర్యాంక్తో కె ఐ పి ఇనిస్టిట్యూట్కు మంచి గుర్తింపు లభించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని గాయత్రిని అభినందించారు.

# అకాల వర్షంలో రైతులకు అండగా నిలిచిన అచ్చంపేట పోలీసులు

- మార్కెట్ యార్డ్‌లో తడిసిన మొక్కజొన్నను కాపాడేందుకు సహాయక చర్యలు
- డీఎస్పీ పల్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసు సిబ్బంది
- వెంటనే స్పందించిన ఎమ్మార్వో.. ధాన్యం రక్షణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



అచ్చంపేట, మే 23 (మనం న్యూస్): నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో శనివారం సాయంత్రం కురిసిన భారీ అకాల వర్షం మార్కెట్ యార్డ్‌లో కలకలం రేపింది. అమ్మకాలకు రైతులు మార్కెట్కు తీసుకొచ్చిన మొక్కజొన్న వర్షపు నీటిలో తడిసిపోవడంతో పాటు కొంత ధాన్యం నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

భారీ వర్షం కారణంగా మార్కెట్ యార్డ్ మొత్తం నీటితో నిండిపోవడంతో మొక్కజొన్న కుప్పలు తడిసిముద్దయ్యాయి. వర్షపు నీరు ఒక్కసారిగా యార్డ్‌లోకి చేరడంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమించారు. కొందరు రైతులు బస్తాలను భుజాలపై మోస్తూ ఎత్తైన ప్రాంతాలకు తరలించగా, మరికొందరు చేతులతో నీటిని మళ్లించే ప్రయత్నం చేశారు.

ఈ పరిస్థితిని గమనించిన అచ్చంపేట పోలీసులు వెంటనే స్పందించి రైతులకు అండగా నిలిచారు. అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్ ఆదేశాల మేరకు అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ తన సిబ్బందితో కలిసి మార్కెట్ యార్డుకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

పోలీసులు రైతులతో కలిసి తడిసిన మొక్కజొన్న బస్తాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న ధాన్యాన్ని కాపాడేందుకు సహాయం చేశారు. వర్షం మధ్యలోనే పోలీసు సిబ్బంది రైతులతో కలిసి పనిచేయడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. రైతులు కూడా పోలీసుల సేవలను అభినందించారు.

అదేవిధంగా అచ్చంపేట ఎమ్మార్వో కూడా ఘటనపై వెంటనే స్పందించారు. మార్కెట్ యార్డ్‌లో తడిసిన ధాన్యం మరింత నష్టపోకుండా ఉండేందుకు తక్షణ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయించారు. ధాన్యాన్ని నిల్వ చేసేందుకు తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి రైతులకు సహాయం అందించారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా భారీ నష్టం వాటిల్లిందని, అయితే పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి సహాయం చేయడం కొంత ఊరటనిచ్చిందన్నారు. తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

మార్కెట్ యార్డ్‌లో సరైన షెడ్లు, గోదాములు, నీటి పారుదల సదుపాయాలు ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ప్రతి వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని నష్టపరిహారం ప్రకటించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

# పేద విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం సమాజ బాధ్యత

- అప్ప శివ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డుల ప్రదానం
- విద్యార్థులకు నగదు బహుమతులు, మెమొంటోలు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- నల్లమల్ల ప్రాంతం నుంచి విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం గర్వకారణం
- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపు







అచ్చంపేట, మే 23 (మనం న్యూస్): పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సరైన ప్రోత్సాహం అందితే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సామర్థ్యం కలిగి ఉంటారని పేర్కొన్నారు.

అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అప్ప శివ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శనివారం ఘనంగా ప్రతిభ అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై విద్యార్థులకు నగదు బహుమతులు, మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.20 వేల నగదు, రెండో బహుమతిగా రూ.10 వేల నగదు, మూడో బహుమతిగా రూ.5 వేల నగదు ప్రదానం చేశారు. అలాగే పదో తరగతిలో 400కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక ప్రతిభ అవార్డులు, జ్ఞాపికలు అందించి అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతానికి చెందిన అప్ప శివ గారు పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నగదు బహుమతులతో పాటు ప్రతిభ అవార్డులు అందించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు.



నియోజకవర్గంలోని విద్యార్థులు అత్యుత్తమ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన, ఉన్నత విద్య అవకాశాల పెంపుపై దృష్టి సారించారని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఎమ్మెల్యే సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి మార్గదర్శకులుగా ఉండాలని కోరారు.

అప్ప శివ గారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. సమాజంలో సేవా కార్యక్రమాలు చేసే వ్యక్తులు అందరికీ ఆదర్శంగా నిలుస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల కరస్పాండెంట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ ఈదురు గాలులు వర్షానికి నేల కూలిన భారీ వృక్షాలు

స్తంభించిన ట్రాఫిక్, నిలిచిపోయిన వాహనాలు తప్పిన పెను ప్రమాదం.



కొత్తకోట, మే 23 (మనం న్యూస్): అకాల వర్షాలు, భారీ ఈదురు గాలులు శనివారం సాయంత్రం ఒక్కసారిగా ప్రజలను, రైతులను తీవ్ర ఆందోళన కలిగించింది.

కొత్తకోట పట్టణంతోపాటు జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 హైదరాబాద్ బెంగళూరు రహదారి పాలెం గ్రామం సమీపంలో రహదారి ప్రక్కన ఉన్న భారీ వృక్షాలు ఈదురు గాలులకు నేలకూలడంతో రహదారి పై వాహనాలు స్తంభించి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో స్పందించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులు టోల్గేట్ సిబ్బంది , పోలీసులు రహదారిపై పడిన వృక్షాలను తొలగించి ట్రాఫిక్ ను నియంత్రించారు. దీంతో ప్రయాణికులు, వాహన డ్రైవర్లు ఊపిరి పీల్చుకున్నారు.

అలాగే పట్టణ కేంద్రంలో కొత్తకోట నుండి ఆత్మకూర్ కు వెళ్లే రోడ్డు లో మటన్ మార్కెట్ ముందు చాలా సంవత్సరాల నుండి ఉన్న భారీ వృక్షాలు, చౌరస్తాలో ఉన్న ఫ్లెక్సీలు ఈదురుగాలులకు భారీ వర్షానికి నేలకుల్లడంతో.. ప్రతిరోజు జన సంచారంతో రద్దీగా ఉండే రహదారి. ఆ సమయంలో ప్రజలు, వాహనదారులు ఎవరు లేనందువల్ల భారీ ప్రాణం నష్టం తప్పిందని పట్టణవాసులు పేర్కొన్నారు. స్పందించిన పురపాలక చైర్మన్ అరుణ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది భారీ వృక్షాన్ని రోడ్డుపై నుండి తొలగించి వాహనాలను ట్రాఫిక్ క్లియర్ చేశారు.

సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వరి ధాన్యం రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. వర్షపు నీటితో చెరువులను తలపించేలా ధాన్యపు రాశుల చుట్టూ నీరు చేరుకోవడంతో వరి ధాన్యం తడిసి ముద్దయింది. త్వరగా ధాన్యాన్ని తరలించి తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు పేర్కొన్నారు. మండలంలోని గ్రామాలకు, పట్టణ కేంద్రంలో కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల వల్ల సాయంత్రం నుండి విద్యుత్ అంతరాయం కలగడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.



# దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి

**టీడబ్ల్యూజేఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ డిమాండ్**

**జర్నలిస్ట్ లపై వివక్ష చూపుతున్న సమాచార శాఖ అధికారులు**

మహబూబ్ నగర్, 23మే, (మనం న్యూస్ ): మహబూబ్ నగర్ జిల్లాలో 2026 - 28 సంవత్సరానికి గాను దరఖాస్తు చేసుకున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ బండి విజయకుమార్, రాష్ట్ర నాయకులు మంగళగిరి యాదగిరి, ఫౌండర్ మెంబర్/ కోశాధికారి ఏముల నర్సిములు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహ్మద్ రఫీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండిటి నర్సిములు, మహబూనగర్ జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్, ఉపాధ్యక్షులు సుకుమార్, రాఘవేందర్, ఎం. దాసు, పానుగంటి సురేందర్, జాతీయ కమిటీ మెంబర్స్ పసుపుల శ్రీనివాస్, మోయిజ్, జిల్లా నాయకులు కటిక రవీందర్, వి శ్రీనివాస్ గౌడ్, శ్యామ్యూల్ సుందర్ చారి, కొమ్ము దామోదర్, రాంకొండ, ఆరగిద్ద అనిల్ కుమార్, జంగం దిలీప్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్ష కార్యదర్శులు రమాకాంత్ రెడ్డి, లింగగళ్ల నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. సమాచార శాఖ అధికారులు ఉద్దేశపూర్వకంగా కొర్రీలు వేస్తూ దరఖాస్తులన్నింటినీ పెండింగ్ లో పెట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు. సమాచార శాఖ అధికారులు జర్నలిస్ట్ ల మధ్య వివక్ష చూపుతున్నారని నాయకులు ఆరోపించారు.జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుల అభిప్రాయాలను గౌరవించకుండా ఏకపక్షంగా వ్యవహరించడం అధికారుల నియంతృత వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. పలు దఫాలుగా జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలు జరిగాయని కేవలం 129 మంది జర్నలిస్టులకు మాత్రమే కార్డులు మంజూరు చేశారని తెలిపారు. ప్రింట్ మీడియాకు 78 మందికి, ఎలక్ట్రానిక్ మీడియా 38 మందికి, పిరియాడికల్స్ ఏడు మందికి, సమాచార శాఖ సమాచార శాఖ ఫీల్ సిబ్బంది ఆరుగురికి మొత్తం 129 మందికి మాత్రమే కార్డులు ఇవ్వడం మిగిలిన 349 దరఖాస్తులను పెండింగ్ లో పెట్టడం తగదని పేర్కొన్నారు.

ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, కాలిక పత్రికలు( పీరియాడికల్స్), ఫ్రీ లాన్స్ జర్నలిస్టులు, వెటరన్ జర్నలిస్టులు అందరికీ వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. సమాచార శాఖ అధికారుల తీరుపై సాక్షాత్తు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు సానుకూలంగా ఉన్నప్పటికీ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభుత్వ మెప్పు కోసం మొండి వైఖరితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ రెండవ తేదీ వరకు ప్రతి దరఖాస్తుదారుడైన జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేయకపోతే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దశలవారీగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. అక్రిడిటేషన్ కార్డు జర్నలిస్టుల వృత్తి ధర్మానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్డుతో జర్నలిస్టుల స్వయం ఉపాధి, కుటుంబ ఆరోగ్య బీమా, నిత్యం క్షేత్ర స్థాయి పనిలో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకోవడం, సమాచార సేకరణ వంటి అంశాలు ముడిపడి ఉన్నాయని తెలిపారు.

# సామాజిక న్యాయంకై సమరం యుద్ధం

**జూన్ 14న మహబూబ్ నగర్ పట్టణంలో భారీ బహిరంగ సభ**

**బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన బిసి, ఎస్సి,ఎస్టీ, జెఎసి రాష్ట్ర కార్యదర్శి గుడిసె బాలయ్య ముదిరాజ్**

మహబూబ్ నగర్, 23మే, (మనం న్యూస్ ): సామాజిక న్యాయం, రాజాధికారానికై జరిగే సమరం లో యుద్ధం వలే పోరాటాన్ని చేయాలని, ఎవరి కులము ఎంతో వారికి అంత వాటా రావాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుడిసె బాలయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు . శనివారం మహబూబ్ నగర్ టీఎన్జీవో భవనం లో గోడ పత్రిక బీసీ నేతల తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా గుడిసె బాలయ్య ముదిరాజ్ మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి తెలంగాణ ప్రాంతం అతిపెద్ద అగ్రవర్ణ భూస్వామ్య వ్యవస్థ ఈ వ్యవస్థ కింద మన సభండ కులాలైన 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీలు తరతరాలుగా దోపిడీకి గురై బానిసలుగా నలిగిపోయి కాలిపోయి, నశించిపోయారు తమ జీవితాలని ధ్వంసమైపోయాయి, భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలైన రోజు నుండి నేటి వరకు ఈ బీసీ ఎస్సీ ఎస్టీలు జీవితాలలో కొంత మార్పు ప్రారంభమైంది, కానీ ఆ కొద్ది మార్పు తరతరాల తమ జీవిత విధ్వంశానికి ఏమాత్రం సరిపోదు, సమాధానం కాదు, మూడున్నర కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీల బానిససత్వం కటిక దరిద్రం పేదరికం, అణిచివేత, బద్దలు, కావాలంటే ఒక రాజకీయ భూప్రకాంభం, ఈ జన్మలో రావాలి, అందుకోసం, ఈ ప్రజలలో, సామాజిక నాయం సమరం సాగాలి, రాజాధికారం రగిలించాలి, ఇదే అసలైన ప్రజాస్వామ్యం, గణతంత్ర రాజ్యానికి పునాది, ఇదే భారత రాజ్యాంగం ఆశించింది, జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్సీ రాా, లు కోరుకున్నది, ఇదే ఇప్పుడు మన తెలంగాణ లో మన బిసి ఎస్సీ ఎస్టీలు చేయాల్సిన కర్తవ్యం, ధర్మం, ఇదే ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం అంతట మన వర్గాల ప్రజలని ఈ దిశగా చైతన్యపరిచి సామాజిక నాయం రాజ్యం కై యుద్ధం వైపు నడిపించాలి. దానికోసం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమంలో భాగంగా మహబూబ్నగర్ జిల్లాలో 90 శాతం పైగా ఉన్న బిసి ఎస్సీ ఎస్టీలను చైతన్యం చేస్తున్న క్రమములో జూన్ 14వ తేదీన మహబూబ్నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నాము ఈ సభను విజయవంతం చేయవలసినదిగా బాధ్యత మన అందరిపై ఉంది. రెడ్ల కబంధ హస్తాలలో బంది అయినా మహబూబ్నగర్ గడ్డను విముక్తి చేతము రండి. తరలిరండి. ఇట్టి సమావేశానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుడిసె బాలయ్య ముదిరాజ్ . ప్రముఖ న్యాయవాది బిసి జాకు కన్వీనర్ బెక్కం జనార్ధన్, బీసీ జాక్ రైట్స్ చైర్మన్ సారంగి లక్ష్మీకాంత్ లు మాట్లారు. జడ్చర్ల రంగయ్య మహారాజ్ తదితరులు పాల్గొన్నారు






# జనగణనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రచార రథం

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**జనగణన సందర్భంగా పూర్తి సమాచారం ఇచ్చి సహకరించండి**

**- జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి**

మహబూబ్ నగర్, 24మే, (మనం న్యూస్ ): జనగణనకు ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. జనగణన అన్ని రకాల అభివృద్ధికి ముఖ్యమని, జనగణలో ప్రతి కుటుంబం వారి వివరాలను తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని శనివారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జండా ఊపి ప్రారంభించారు. 2027 జన గణనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ , ఈ నెల 11 నుండి ఎన్యూమరేటర్ లు ఇంటింటికి వచ్చి జనాభా వివరాలు సేకరణ ప్రారంభించారని, ఇందుకు జిల్లాలోని ప్రజలందరూ సరైన, పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. జనాభా వివరాల సేకరణ కేవలం జనాభా లెక్కలకు ఉద్దేశించి మాత్రమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. జనగణనలో ఇండ్లకు సంబంధించిన వివరాలతో పాటు, కుటుంబాల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. జనగణన పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన ప్రచార రథం జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటించి జనగణన పై ప్రజలకు అవగాహన కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ జనగణనకు సహకరించాలని పునరుద్ఘాటించారు. డి.ఆర్.ఓ రామిరెడ్డి , సి పి ఓ రవీందర్ ,జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .



# ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాభివృద్ధితో పాటు కార్మికులకు పని

**- కూలీలు ఉదయం వేళల్లో పనులకు హాజరు కావాలి**

**- ఎండ తీవ్రతకు ముందే పనులు పూర్తి చేయాలని సూచన**

**- ప్రతి కార్మికుడు ఎన్ఎంఎం ఎస్ అటెండెన్స్ నమోదు చేయాలని ఆదేశం**

**- కల్వకుర్తి ఎంపిడిఓ - గాలి యాదయ్య**



కల్వకుర్తి రూరల్, మే 23 (మనం న్యూస్): కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామగిరి ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కల్వకుర్తి ఎంపీడీవో గాలి యాదయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల ప్రగతి, కూలీల హాజరు, వర్క్ సైట్ వద్ద కల్పించిన సౌకర్యాలను ఆయన తనిఖీ చేశారు.పనులకు హాజరైన కూలీలతో ఎంపీడీవో గాలి యాదయ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 5.30 గంటలకే పనులకు రావాలని సూచించారు. ఎండ వేడిమి అధికం కాకముందే నాలుగు గంటలు పనిచేసి, రెండోసారి ఎన్ ఎం ఎం ఎస్ అటెండెన్స్ ఫోటోను అప్లోడ్ చేసి పనులు ముగించుకోవాలని తెలిపారు.అదేవిధంగా ప్రతి జాబ్ కార్డులో పేర్లు ఉన్న వారు తప్పనిసరిగా పనులకు హాజరుకావాలని కోరారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాభివృద్ధితో పాటు కార్మికులకు ఉపాధి లభిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీ గౌడ్, ఫీల్ అసిస్టెంట్ నరేందర్, మరియు కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎంపీడీవో యాదయ్యకు ఘన సత్కారం

కల్వకుర్తి రూరల్, మే 23 (మనం న్యూస్): కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ఉపాధి హామీ పనుల పరిశీలనకు వచ్చిన నూతన ఎంపీడీవో గాలి యాదయ్యను గ్రామ సర్పంచ్ గుండాల గణేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి గ్రామ ప్రజల తరఫున స్వాగతం పలికారు.గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధి, ఉపాధి పనుల నిర్వహణపై స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీ గౌడ్ తో పాటు గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.